పారదర్శకంగా క్వార్టర్ల కోసం కౌన్సెలింగ్

జీఎం కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

రెబ్బెన, నవంబర్ 27 : సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపునకు కౌన్సెలింగ్ పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి స్పష్టం చేశారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో బుధవారం సింగరేణి ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించి, క్వార్టర్లు కేటాయించారు. కొత్తగా విధుల్లో చేరిన, ఇతర ఏరియాల నుంచి బదిలీపై వచ్చిన ఏడుగురు ఉద్యోగులు క్వార్టర్ల కోసం దరఖాస్తు చేసుకోగా, వారికి కేటాయించినట్లు పేర్కొన్నారు. ఏరియా సివిల్(ఎస్ఈ) మదీనా బాషా, సీనియర్ పీవో ఎం శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ అర్చన తదితరులున్నారు.

రోడ్లు, బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం

పనులను ప్రారంభిస్తున్న ఓరియంట్ యూనిట్ హెడ్ బాల గిరిధర్

కాసిపేట, నవంబర్ 27 : కాసిపేట మండలం దేవాపూర్ గ్రామ పంచాయతీలో దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ నిధులతో రోడ్లు, బ్రిడ్జి నిర్మాణ పనులను యూనిట్ హెడ్ బాల గిరిధర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. దేవాపూర్ గ్రామంలోని అచ్యుతరావు గూడెం నుంచి లచ్చిరెడ్డి గూడెంను కలిపే సీసీ రోడ్డుతో పాటు, నాయికపు గూడెం నుంచి గట్రావ్‌పల్లి గ్రామ పంచాయతీలోని గ్రామాలను కలిపే రోడ్డు, తుడుంగూడెం గ్రామానికి వెళ్లే దారిలోని బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ హెచ్ఆర్ జీఎం కులకర్ణి, పెద్దలు పాల్గొన్నారు.

పెద్దవాగు తీరాన కార్తీక సందడి

సైకత లింగానికి పూజలు చేస్తున్న భక్తులు

దహెగాం, నవంబర్ 27 : దహెగాం మండలం పాతలగ్గాం సమీపంలోని పెద్దవాగులో బుధవారం కార్తీక సందడి నెలకొంది. లగ్గాం గ్రామానికి చెందిన భక్తులు శ్రీ ఉమాచంద్రశేఖర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఎడ్లబండ్లలో బయల్దేరి వాగుకు చేరుకున్నారు. పుణ్యస్నానాలు చేసి, వేదపండితులు మోడెపల్లి శ్రీకాంతచారి ఆధ్వర్యంలో కార్తీక దీపాలు వదిలారు. సైకత లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేశవస్వామి ఆలయంలో పూజలు చేసి, సహపంక్తి భోజనాలు చేశారు.

పులి కదలికలపై అప్రమత్తంగా ఉండండి

కొండపల్లిలో డప్పు చాటింపు వేయిస్తున్న అటవీ అధికారులు

పెంచికల్‌పేట్, నవంబర్ 27 : పెద్దపులి కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు సూచిస్తున్నారు. మండలంలోని కొండపల్లి, లోడుపల్లి, జైహింద్‌పూర్ గ్రామాల్లో బుధవారం రాత్రి డప్పు చాటింపు వేయించారు. రైతులు ఉదయం 11 గంటల వరకు పత్తి చేలు, పంట పొలాలకు, పశువుల కాపరులు అటవీ ప్రాంతంలోకి వెళ్లవద్దని సూచిస్తున్నారు. బెజ్జూర్ మండలం సలుగు పల్లి-పెంచికల్‌పేట్ ప్రధాన రహదారి గొల్లదేవర పరివాహక ప్రాంతంలో పులి సంచారం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

బీఆర్ఎస్వీ వేమనపల్లి అధ్యక్షుడిగా రమేశ్‌గౌడ్



నియామక పత్రం అందుకుంటున్న రమేశ్‌గౌడ్

వేమనపల్లి, నవంబర్ 27 : బీఆర్ఎస్వీ వేమనపల్లి మండలాధ్యక్షుడిగా బుర్రి రమేశ్‌గౌడ్ నియమితులయ్యారు. బుధవారం బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోలి వేణుమాధవ్‌రావు, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్, మాజీ సర్పంచ్ సంతోష్, సుధాకర్, పున్నం, పోశం, పవన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చదువుపై శ్రద్ధ చూపాలి

లక్షెట్టిపేట, నవంబర్ 27 : పరీక్షల సమయం దగ్గర పడుతున్నదని, ప్రతి విద్యార్థి చదవుపై శ్రద్ధ చూపాలని మంచిర్యాల జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి జాదవ్ అంబాజీ సూచించారు. పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పదోతరగతిలో ప్రతి ఒక్కరూ మంచి జీపీఏ సాధించాలన్నారు. అనంతరం పాఠవాల పరిసరాలను పరిశీలించారు. అలాగే జాతీయస్థాయి సైకిల్ పోటీలో పాల్గొంటున్న విద్యార్థినులను అభినందించారు. ఇటీవల పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినులకు ధ్రువపత్రాలు అందజేశారు. హెచ్ఎం సత్యనారాయణ, హెచ్‌డబ్లూవో మల్లారెడ్డి, క్రీడల అధికారి జీవరత్నం, సిబ్బంది ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

మందమర్రి, నవంబర్ 27 : సింగరేణి సంస్థలో మెడికల్ అన్‌ఫిట్ ద్వారా రిటైర్డ్ అయిన, సర్వీస్ పూర్తి చేసి విరమణ పొందిన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం నాయకులు కోరారు. మందమర్రి పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం వారు మాట్లాడారు. 2021 జూలై తరువాత రిటైర్డ్ అయిన కార్మికులకు 11వ వేజ్‌బోర్డు పెన్షన్‌ను వెంటనే చెల్లించాలన్నారు. గోదావరిఖనిలోని సీఎంపీఎఫ్ కార్యాలయం పరిధిలో ఐదు వేల మంది రిటైర్డ్ కార్మికులు ఉన్నారని కొత్త పెన్షన్ అందక వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. సమావేశంలో రిటైర్డ్ కార్మిక సంఘం నాయకులు వాసాల శంకర్, శనిగారపు రాజేశం, ఎల్లారం, రాజమొగిలి, వీరయ్య, గసికంటి మల్లయ్య, బచ్చలి భీమయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట ఎస్సీ వసతి గృహం తనిఖీ

లక్షెట్టిపేట, నవంబర్ 27 : పట్టణంలోని ఎస్సీ వసతి గృహాన్ని మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి, విద్యార్థుల సంఖ్యను అక్కడ పని చేసే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వసతిగృహ పరిసరాలు, స్టోర్ రూంను పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది రాజు, వెంకటేశ్ తదితరులున్నారు.

దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

మందమర్రి, నవంబర్ 27 : తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రాణాలకు తెగించి చేపట్టిన అమరణ నిరాహార దీక్షను గుర్తు చేసుకుంటూ ఈ నెల 29న జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించతలపెట్టిన దీక్షా దివస్‌ను చెన్నూర్ నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల నాయకులు పిలుపునిచ్చారు. మందమర్రి పట్టణంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజా రమేశ్, పట్టణాధ్యక్షుడు జే రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలను కదిలించిన ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ నిర్వహించనున్న దీక్షా దివస్ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, అందులో భాగంగా మంచిర్యాల ప్రభుత్వ దవాఖానలో పండ్ల పంపిణీ ఉంటుందన్నారు. తెలంగాణ ఏర్పడిన పదేండ్ల స్వపరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి సాధించిందని, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో విధ్వంస పాలన సాగుతున్నదని ఆరోపించారు. మళ్లీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్, ఆరు గ్యారంటీలు, ఎన్నికల హామీలను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నదని మండిపడ్డారు. సమావేశంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ సీనియర్ నాయకులు బడికెల సంపత్‌కుమార్, ఓ రాజశేఖర్, ఎండీ అబ్బాస్, బండారి సూరిబాబు, కొంగల తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేశ్, మేడిపల్లి మల్లేశ్, పల్లె నర్సింగ్, భూపెల్లి కనకయ్య, చేగొండ శంకర్, శివనాయక్, పూసాల ఓదెలు, మొగురం శ్రీనివాస్, సాగర్‌బాబు, భట్టు రాజ్‌కుమార్, రాం సురేశ్, అందె శ్రీకాంత్, బేతి మల్లేశ్, చక్రపాణి, రాకేశ్, లింగమూర్తి, సోషల్ మీడియా పట్టణ ఇన్‌చార్జి సీపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిలో : మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల నాయకులు

భీమారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కులగూర రాజ్‌కుమార్

భీమారం, నవంబర్ 27 : భీమారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేరకుల సమావేంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్ మాట్లాడారు. కేసీఆర్ దీక్ష చేపట్టకుంటే ఈ రోజు తెలంగణ వచ్చేది కాదని అన్నారు. రేవంత్ పాలన చూస్తుంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనను తలపిస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాము, నాయకులు గుడిమెల వెంకన్న, దాసరి మణిదీపక్, వడ్లకొండ కిష్టయ్య, బల్లు పాల్గొన్నారు.

సన్నాహక సమావేశానికి తరలిన నాయకులు

రెబ్బెన, నవంబర్ 27 : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన దీక్షా దివస్ సన్నాహక సమావేశానికి రెబ్బెన మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. వారిలో పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కుందారపు శంకరమ్మ, మాజీ జడ్పీటీసీ అజ్మీరా బాబురావ్, మాజీ ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, మాజీ వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సంగం శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు తోట లక్ష్మణ్, బుర్స పోశమల్లు, మాజీ డైరెక్టర్ పల్లె రాజేశ్వర్‌రావు, మాజీ ఉప సర్పంచ్‌లు మదాసు రవీందర్, బొమ్మినేని శ్రీధర్ తదతరులు ఉన్నారు.



బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావుతో నాయకులు

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధచూపాలి

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 27 : ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారికి కేటాయించిన మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఎంఈవోలు, హెచ్ఎంలు, కాంప్లెక్స్ హెచ్ఎంలను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు సకాలంలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని, శుద్ధమైన తాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేవించారు. ఆయా పాఠశాలల్లోని ఆర్వో ప్లాంట్ నుంచి నీటి నమూనాలు సేకరించి, పరీక్షించాలని సూచించారు. విద్యార్థులకు వంట తయారుచేసే పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, వంట తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులను వినియోగించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సమష్టిగా పని చేయాలని సూచించారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ టౌన్ : మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల సందర్శన..

జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా బాలికల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. వంటశాల, గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, సామగ్రి నిల్వలను పరిశీలించారు. భోజన వసతి, సదుపాయాలు మెరుగ్గా ఉండేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఇటీవల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడా పాఠశాల హ్యాండ్ బాల్, అథ్లెటిక్స్ విద్యార్థులను అభినందించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపి, జిల్లా కీర్తిని చాటాలని ఆకాంక్షించారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రమాదేవి, ఏటీడీవో చిరంజీవి, హెచ్ఎం జంగు, గిరిజన ఆశ్రమ పాఠశాలల క్రీడాధికారి మీనారెడ్డి, వార్డెన్ సాయిబాబా, క్రీడా పాఠశాల కోచ్‌లు అరవింద్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

నిషా ముక్తి భారత్ కార్యక్రమం..

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 27 : కలెక్టరేట్‌లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నిషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, డీపీవో భిక్షపతి గౌడ్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావుతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల భవిష్యత్‌పై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలన్నారు. మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించేందుకు డ్రగ్ ఫ్రీ సొసైటీని ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రజలు, విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగం నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేయాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించాలని, సంక్షేమ అధికారిని నోడల్ అధికారిగా నియమించామని తెలిపారు.

సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొనాలి

మందమర్రి, నవంబర్ 27 : విద్యార్థులు చదువుతో పాటు, దేశానికి సేవ చేసే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని మందమర్రి ఏరియా డీవైపీఎం ఎండీ ఆసీఫ్ సూచించారు. సింగరేణి పాఠశాల ఆవరణలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న స్కౌట్స్ అండ్ గైడ్ శిక్షణ శిబిరం బుధవారంతో ముగిసింది. ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, స్కౌట్స్ అండ్ గైడ్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు కృష్ణ, శక్తికుమార్, కల్పలత, కుమార్, శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, స్వర్ణలత పాల్గొన్నారు.

హోటల్‌లో మంటలు

రెబ్బెన, నవంబర్ 27 : రెబ్బెన మండల కేంద్రలోని సంతోష్‌కు చెందిన హోటల్‌లో బుధవారం ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించాయి. స్థానికులు అప్రమత్తమై రెబ్బెన సీఐ బుద్ధె స్వామి, ఎస్ఐ చంద్రశేఖర్‌కు సమచారం అందించారు. వారు ఆసిఫాబాద్ ఫైర్ ఇంజిన్‌కు, డీబీఎల్ కంపెనీ వారికి సమచారం ఇచ్చి ట్యాంకర్‌ను పంపించారు. రెబ్బెన తహసీల్దార్ రామ్మోహన్‌రావు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. స్థానికులు కార్బన్‌డైఆక్సైడ్ సిలిండర్‌లు తీసుకవచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

పొగాకు నియంత్రణపై అవగాహన

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 27 : జిల్లా కేంద్రంలోని పీటీజీ గిరిజన గురుకులంలో బుధవారం విద్యార్థులకు వైద్యాధికారి వినోద్ కుమార్, ప్రిన్సిపాల్ భద్రయ్యతో కలిసి పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ఏఎన్ఎం, సిబ్బంది సంతోష్, ఉపాధ్యాయులు మాన్కు, తిరుపతి, అఖిల, వేణు తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలు సకాలంలో చెల్లించాలి

కెరమెరి, నవంబర్ 27 : తెలంగాణ గ్రామీణ బ్యాంకులో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ రాయితీ అమలవుతుందని బ్యాంక్ మేనేజర్ శ్రీపాద్ తెలిపారు. నాబార్డ్ ఆర్థిక సౌజన్యంతో వై రమేశ్ కల్చరల్ టీం కళాజాత బృందంతో బుధవారం కెరమెరి బ్రాంచ్ ఆధ్వర్యంలో పెద్ద సాకడ, కెరమెరి గ్రామాల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీవో రమేశ్, సాకడ గ్రామ పటేల్ కుర్సెంగా సోంజీ, కెరమెరి గ్రామ పటేల్ సోనేరావ్, కళాజాత బృందం సభ్యులు, రైతులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల తనిఖీ

దండేపల్లి, నవంబర్ 27 : దండేపల్లి మండలం ముత్యంపేట, నల్కివెంకటాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంచిర్యాల డీఆర్డీవో కిషన్ బుధవారం తనిఖీ చేశారు. ఐకేపీ ఏపీఎం వేణు, ఎంపీఎం బ్రహ్మం, సీపీ శ్రీనివాస్‌గౌడ్, డీఆర్డీవో సీసీ కమార్ తదితరులున్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

వేమనపల్లి, నవంబర్ 27 : బుయ్యారంలోని గుడుంబా స్థావరాలపై బుధవారం టాస్క్‌ఫోర్స్ సీఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న, నీల్వాయి ఎస్ఐ శ్యాం పటేల్ దాడులు నిర్వహించారు. 5 లీటర్ల గుడుంబా, 22 డ్రమ్ములో నిల్వ చేసిన సుమారు 4 వేల లీటర్ల బెల్లం పానకం, ముడి సరుకును ధ్వంసం చేసినట్లు వారు. తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

హార్వెస్టర్ యజమాని దారుణ హత్య

మహదేవపూర్ మండలంలో ఘటన

మహదేవపూర్ (కాళేశ్వరం), నవంబర్ 27 : చెన్నూర్ మండలం కొమ్మెర గ్రామానికి చెందిన హార్వెస్టర్ యజమాని ముత్యాల శ్రీకాంత్ గౌడ్ (26) దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం సంద్రుపల్లి శివారులో బుధవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ముత్యాల శ్రీకాంత్ గౌడ్ మహదేవపూర్ మండలం సంద్రుపల్లి గ్రామానికి పరికోత కోసం హార్వెస్టర్‌తో పాటు డ్రైవర్‌ను పంపించాడు. పని పూర్తవడంతో తీసుకెళ్లేందుకు కారులో గ్రామానికి వెళ్లాడు. అక్కడి హనుమాన్ గుడి వద్ద వేచిచూస్తున్న క్రమంలో పల్సర్ బైక్‌పై గుర్తు వ్యక్తులు వచ్చి కారులో కూర్చున్న శ్రీకాంత్‌ను కత్తులతో కడుపులో పొడిచి హత్య చేశారు. దూరం నుంచి గమనించిన హార్వెస్టర్ డ్రైవర్ కేకలు వేయడంతో దుండగులు బైక్‌ను వదిలేసి అక్కడి నుంచి పారిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. కాగా, హత్యకు గల వివరాలు తెలియాల్సి ఉంది.

'మిథనాల్ ప్లాంట్‌తో కాలుష్యాన్ని అరికట్టవచ్చు'

జైపూర్, నవంబర్ 27 : జైపూర్ సింగరేణి విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ఏర్పాటు చేయనున్న మిథనాల్ ప్లాంటు ద్వారా కాలుష్యాన్ని అరికట్టవచ్చని ఎన్టీపీపీ ఈడీ రాజశేఖర్ తెలిపారు. కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం పర్యావరణానికి సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్టీపీపీ పరిసర ప్రాంతాలతో పర్యావరణ స్థితిగతులను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కర్బన ఉదారాలను తగ్గించేందుకు చేపడుతున్న మిథనాల్ ప్లాంటు వివరాలను తెలిపారు. సమావేశంలో జీఎం పీసీఎస్ శ్రీనివాసులు, చీఫ్ ఆఫ్‌వో అండ్‌ఎం జైన్‌సింగ్, ఏజీఎం సివిల్ ప్రసాద్, ఏజీఎం ఈఅండ్‌ఎం మదన్‌మోహన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక

కౌటాల, నవంబర్ 27 : రాష్ట్రస్థాయి అథ్లెటిక్ (అండర్ 12) పోటీలకు కౌటాల జడ్పీ పాఠశాల విద్యార్థులు సాయి కిరణ్, అంజన్న ఎంపికైనట్లు హెచ్ఎం నారాయణ సింగ్ బుధవారం తెలిపారు. మంచిర్యాలలో డిసెంబర్ 1న జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్ఎంతో పాటు పీడీ హరి కృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

నేరాల నియంత్రణకే తనిఖీలు

కోటపల్లి, నవంబర్ 27 : నేరాల నియంత్రణ కోసమే గ్రామాల్లో నిర్బంధ తనిఖీలు చేస్తున్నట్లు కోటపల్లి ఎస్ఐ రాజేందర్ తెలిపారు. పిన్నారంలో బుధవారం ఉదయం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పార్టీ పోలీస్‌లు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

లక్షెట్టిపేట, నవంబర్ 27 : మంచిర్యాలలో శుక్రవారం నిర్వహించే గుల గణన ముగింపు సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలకంఠేశ్వర్‌రావు అన్నారు. పట్టణంలోని ఐబీలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు కళ్యాణం రవి, శంకర్‌గౌడ్, వెల్పుల సాగర్, లింగన్న, నర్సయ్య, అలీం, సుధాకర్ పాల్గొన్నారు.

మాల మహానాడు పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 27 : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాల మహానాడు ప్రధాన కార్యదర్శి సొల్లు లక్ష్మితో కలిసి మాల మహానాడు పోస్టర్‌ను ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ హైదారాబాద్‌లో డిసెంబర్ 1న జరుగనున్న మాల మహానాడు కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని అన్నారు. నామాల సుధాకర్, వనజ, నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి తాళం

బెల్లంపల్లి, నవంబర్ 27 : మండలంలోని కన్నాల పంచాయతీ పరిధి లక్ష్మీపూర్ అంగన్‌వాడీ కేంద్రానికి బుధవారం తాళం వేసి ఉంది. సదరు టీచర్ ఐసీడీఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి వెళ్లారు. ఆయా మూడేళ్ల క్రితం మృతి చెందగా, టీచర్‌తోనే కేంద్రం కొనసాగుతున్నది. మీటింగ్‌లకు వెళ్లినప్పుడు కేంద్రానికి తాళం వేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయా పోస్టును భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

జాతర ఉత్సవాలు ప్రారంభం

కౌటాల, నవంబర్ 27 : మండల కేంద్రంలోని స్వయంభూ కంకాలమ్మ-కేతేశ్వర స్వామి జాతర మహోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 2వ తేదీ వరకు జరగనున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు సులువ కనకయ్య తెలిపారు. 1వ తేదీన జాతర మహోత్సవం ఉంటుందని, భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం బృందావనం, కాశీ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి స్వామీజీలు హాజరవనున్నట్లు తెలిపారు.

రెబ్బన్‌పల్లి పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటు

దండేపల్లి, నవంబర్ 27 : దండేపల్లి మండలం రెబ్బన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన లైబ్రరీని బుధవారం ఎంఈవో దుర్గం చిన్నయ్య ప్రారంభించారు. హెచ్ఎం మంత్రి రాజు, ప్రోగ్రాం ఆఫీసర్లు నితిన్‌కుమార్, మహేశ్, మధు, పీఎస్ హెచ్ఎం లేదాళ్ల రాజేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు రమేశ్, నర్సయ్య, మాజీ సర్పంచ్ అశోక్ పాల్గొన్నారు.

కుట్టు మిషిన్లు పంపిణీ

కాసిపేట, నవంబర్ 27 : మందమర్రి ఏరియాలోని కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ ప్రభావిత గోండుగూడెంలో సీఎస్ఆర్ పథకం కింద 5 కుట్టు మిషిన్లను సింగరేణి ఆధ్వర్యంలో మహిళలకు అందించారు. మందమర్రి ఏరియా జీఎం దేవేందర్ ముఖ్యఅతిథిగా హాజరై, పంపిణీ చేశారు. ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, సీఎంవోఏఐ అధ్యక్షుడు రమేశ్, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, గోండుగూడెం గ్రామ పెద్దలు అచ్యుత్‌రావు పాల్గొన్నారు.

ఒకరికి ఏడాది జైలు

మంచిర్యాల అర్బన్, నవంబర్ 27 : జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఐ గర్మిళ్ల బ్రాంచ్‌కు సంబంధించిన ఏటీఎంలో చోరీకి యత్నించిన మందమర్రి యాపల్‌కు చెందిన